

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 05 మార్చి 2023 పేజీలు : 04


# హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు





స్వామి వారి రథాన్ని లాగుతున్న ఆలయ ఈవో, చైర్మన్

హంస వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు →

**కదిరి టౌన్, మార్చి 4 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేతుడైన మొట్టమొదటిగా హంస వాహనంపై ఊరేగారు. బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహనం అనంతరం స్వామివారు నిత్యకంకర్యములు, యాగశాలలో హోమం, విశేష కుంకుమార్చన, పుష్పాలంకరణలు పూర్తి అయిన పిమ్మట రుత్వికులు శ్రీవారిని హంస వాహనంపై ఆశీనులను చేశారు. శ్రీదేవిభూదేవి సమేతుడైన శ్రీరివానిని ఆలయ ఈఓ పట్టెం గురు ప్రసాద్, చైర్మన్ జరిపిటి గోపాల కృష్ణతోపాటు పాలక మండలి సభ్యులు, భక్తాదులు స్వామివారి రథాన్ని లాగి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. ఈ హంస వాహానానికి ఉభయ దారులుగా తోటెశెట్టి రాజగోపాల్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. హంస వాహనంపై తిరుమాడ వీదుల్లో ఊరేగుతున్న స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# కళ్యాణదుర్గం నియోజకవర్గంకు మహర్దశ

**- ఫలిస్తున్న జికె కృష్ణమూర్తి పరిశ్రమల పోరాటం**
**- ఏడాది పూర్తి కాకుండానే ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జికె**
**- ఈ పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు సౌకర్యం**



ఎంఓయు కుదుర్చుకున్న పత్రాలను చూపుత్ను దృశ్యం

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో**

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం రెండో రోజు విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో అంగీకారం తెలిపింది. రెండో రోజు శనివారం పోస్‌పోల్ కంపెనీ రూ.275 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయూ కుదుర్చుకున్నారు. పోస్‌పోల్ కంపెనీ సిఈఓ కిరణ్, డైరెక్టర్ శశిధర్, ఎస్ఎస్ఆర్ఈపిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బెస్తరపల్లి కృష్ణమూర్తిలు విశాఖలో జరిగిన సమ్మిట్‌లో అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జికె కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు నేను 2022 జనవరిలో నియోజకవర్గం నిరుద్యోగులకు మాట ఇచ్చా అని ఏడాది తిరగకుండానే పరిశ్రమల స్తాపనకు అటు పెట్టుబడి దారులు, ఇటు ప్రభుత్వం ఒకే సారి తీసుకొచ్చేందుకు అవకావం దొరికిందన్నారు. ఈ పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతోపాటు ఇక్కడ తయారయ ఏయ అగ్రికల్చర్ ప్రాడక్ట్ స్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నా కల నిజమైందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పరిశ్రమలు తీసుకురావాలని అనుకునేవాన్ని శ్రీశ్రీశ్రీ అక్కమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఆ కల నెరవేరిందన్నారు. ముందుగామొదటి దశలో రూ.275 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ప్రతినిధులకు నియోజకవర్గంలో అధికారులు, యువత సహకారం అందిస్తే త్వరలో నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందులో ఫుడ్ టెక్నాలజీ, మ్యాన్ ఫ్యాక్చర్ అగ్రికల్చర్, ఫుడ్ రిలేటివ్ ప్రాడక్ట్ పరిశ్రమల స్థాపనకు సహకరించిన ప్రబుత్వానికి, పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన పోస్‌పోల్ కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

**రెండు నెలల క్రితమే జికె కృష్ణమూర్తి ఆధ్వర్యంలోభూములు పరిశీలించిన పోస్‌పోల్ కంపెనీ ప్రతినిధులు :**

రెండు నెలల క్రితమే పోస్‌పోల్ కంపెనీ ప్రతినిధులను బెస్తరపల్లి జికె కృష్ణమూర్తి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో భూములను పరిశీలించేందుకు తీసుకురాగా ఇక్కడ పరిశ్రమలు పెట్టేందుకు అనువైన ప్రదేశం అని, ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడతామని ఆరోజే చెప్పారన్నారు. అనుకున్న ప్రకారమే నేడు పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయు యూత్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నారు. రానున్న రోజుల్లో కళ్యాణదుర్గం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి జరిగేందుకు అవకాశం ఉందని అందరూ సహకరించాలని కోరారు.

# నేను ఓ రైతు బిడ్డను..రైతు కష్టాలు నాకు తెలుసు

## -ఉత్సాహంగా 5వ రోజు ప్రజాసంక్షేమయాత్ర



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**పెద్దపప్పూరు, మార్చి 4 ప్రభాతవార్త**

నేడు ఒరైతుబిడ్డను, రైతుల కష్టాలు ఎలా వుంటాయో నాకు తెలుసంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. తాను ఎమ్మెల్యే కాకముందు పెద్దపప్పూరు మండలంలో పాదయాత్ర చేపట్టానని, ఆరోజుల్లో వర్షాలు లేక రైతులు తీవ్రంగా సాగునీటి కోసం ఇబ్బందులు పడేవారన్నారు. ఏ గ్రామంలో రైతును కదిలించినా వర్షాలు లేవు బోర్లు ఎండిపోయాయి, నీరులేక పంటలు పండించుకోలేకపోతు న్నాం, మండలంలో మూడు రిజర్వాయర్లు వున్నా చుక్క నీరు లేదంటూ నాతో ఆవేదన వ్యక్తం చేశారని, నేను ఆనాడే చెప్పా రిజర్వాయర్లకు నీరు నింపి రైతులను ఆదుకుంటానని ఇచ్చిన మాట కోసం గత మూడేళ్లుగా ఎన్ని కష్టాలు ఎదురైనా రిజర్వాయర్లను నీటితో నింపాం, కాలువలకు నీరు వదిలాం ఆనాటి పరిస్థితులు ఈనాడు లేకుండా రైతులు ఎక్కడ సాగునీటి ఇబ్బందిలేకుండా చూస్తున్నామని ధైర్యంగా చెప్పగలుగుతున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పసలూరులో ప్రసంగించారు. మండలంలోని కొట్టాలపల్లి, పసలూరు, గార్లదిన్నెమీదుగా బొందలదిన్నె వరకు 5వరోజు ప్రజాసంక్షేమపాదయాత్ర శనివారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన పసలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. జె.సి సోదరులు ఏనాడు కూడా ఇంటింటికి వచ్చి ప్రజలను ఓటు అడిగిన దాఖలాలు లేవన్నారు. పల్లెల్లో మనుషుల కష్టాలు గాని, రైతులకష్టాలుగాని అడిగితెలుసుకున్న పాపానపోలేదన్నారు. గడిచిన 30ఏళ్లలో తాడిపత్రిప్రాంతంలో ఒక నియంత పాలన సాగిందన్నారు. ఈనాడు పేదలకు ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నది కేవలం వైసిపి ప్రభుత్వమేనని గర్వంగా చెప్పగలుగుతున్నామన్నారు. ఎవరికి చెప్పాల్సిన పనిలేదు, ఎవరిని అడగాల్సిన పనిలేదు మీ ఇంటికి లబ్ది చేకూరి మంచి జరిగిందని మీరు నమ్మితే మరోసారి వైసిపికి ఓటువేసి తనతో పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథ్‌రెడ్డి, జెడ్పిటిసి రమాదేవి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైస్ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, బొందలదిన్నె రాఘవరెడ్డి, రాంబాబు, పురుషోత్తంరెడ్డి, కమలాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ప్రాబబుల్స్‌కు ఎంపికైన పివికెకె ఐటి డిప్లమో విద్యార్థిని



విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో**

నగరంలోని స్థానిక రుద్రంపేట వద్ద గల పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాలలో రెండవ సంవత్సరం ఈసీఈ బ్రాంచ్‌లో చదువుతున్న డి.స్రవంతి ఈ నెల 11వ తారీఖున జరగబోవు ఆల్ ఇండియా సౌత్‌జోన్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్ స్ అండ్ గేమ్స్ మీట్ చెస్ ప్రాబబుల్స్‌కు బాలికల విభాగంలో ఎంపిక అవ్వడం జరిగిందని పివికెకె ఐటి డిప్లమా కళాశాల ప్రిన్సిపాల్ జియన్‌యస్ వైభవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డా.పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ముందు నుంచి పివికెకె ఐటి కళాశాలలో చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతను ఇస్తున్నామని అందులో భాగంగానే మా కళాశాలకు సంబంధించిన ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని వారిలో ఉన్న ప్రతిభతో బహుమతులు కూడా సాధించడం జరుగుతోందని తెలియజేశారు. అలాగే కళాశాల చైర్మన్ డా.పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. పివికెకె ఐటి క్యాంపస్‌లో విద్యార్థుల కోసం క్రీడలకు సంబంధించి ఎన్నో వసతులను నెలకొల్పామని, అలాగే క్రీడల పరంగా ఆసక్తి కనబర్చిన విద్యార్థుల కోసం శిక్షణ కూడా ఇస్తున్నామని తెలియజేశారు. అలాగే సెలెక్ట్ అయిన అమ్మాయికి తోడ్పాటు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసిఈ ఇంచార్జ్ విభాగాధిపతి యస్.కె.ప్రభుకిరణ్, పాలిటెక్నిక్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ యస్.దూద్‌పీరా పాల్గొన్నారు.

# డాక్టర్ హరికృష్ణకు పితృ వియోగం

## -సంతాపం వెలిబుచ్చిన సిఎం జగన్



మల్ రెడ్డి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం తీసుకెళుతున్న దృశ్యం ↔




**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 04, ప్రభాతవార్త ప్రతినిధి:**

వృద్దాప్యంతో గత కొన్ని రోజులుగా అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితమైన డాక్టర్ హరికృష్ణ తండ్రి ముక్తాపురం మల్ రెడ్డి(90) శనివారం పరమపదించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేక కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ హరికృష్ణ తండ్రి మల్‌రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం వెలిబుచ్చారు. జిల్లాలోని పలువురు నేతలతో పాటు రాష్ట్రంలోని ముఖ్యనేతలు ఆయన తండ్రి మృతి పట్ల సంతాపం వెలిబుచ్చారు. మల్ రెడ్డి గోరంట్ల ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా దాదాపు 30 సంవత్సరాల పాటు పని చేసి గోరంట్ల నియోజకవర్గంలోని ప్రముఖ నేతలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకున్నారు. ఇతనికి చంద్రమౌళి రెడ్డి, డాక్టర్ హరికృష్ణతో పాటు ఒక కూతురు మానసలు సంతానం. ఆయన భార్య శామలమ్మ కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామ వాసి. ఈయనది బుక్కపట్నం మండలం సిద్ధరాంపురం స్వగ్రామం. కమ్యునిష్టు భావాలు కలిగిన ముక్కుసూటి మనస్థత్వం ఆయనది. పుట్టపర్తి ప్రాంతంలో ఆయన అన్ని వర్గాల వారితో కలుపుగోలుగా ఉంటూ ఈ ప్రాంతంలోని పలువురి ఆదరాభిమానాలను చూరగొన్నారు. ఈయన పాతతరం అగ్ర రాజకీయ నేతలతో మంచి సంబంధాలు నెలకొల్పుకున్నారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగ సంఘాల్లో క్రియా శీలకంగా వ్యవహరిస్తూ వారు ఎదుర్కొనే సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించేందుకకు విశేషమైన కృషి సలిపారు. ఈయన పెద్ద కుమారుడు చంద్రమౌళి రెడ్డి హౌసింగ్ పిడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన తన కూతురిని మాజీ జడ్పిఛైర్మన్ రెడ్డప్పరెడ్డి కుమారునికి ఇచ్చి వివాహం చేయగా, కర్నూలు జిల్లా మాజీ మంత్రి ఎస్.వి.సుబ్బారెడ్డి మనుమరాలు అయినటువంటి డాక్టర్ రేణుకను తన రెండవ కుమారుడు అయిన డాక్టర్ హరికృష్ణతో వివాహం చేశారు. ఈయన అంత్యక్రియలకు స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంటతో పాటు పలువురు నేతలు హాజరు కాగా, స్వగ్రామమైన సిద్ధరాంపురంలో అంత్యక్రియలను శనివారం సాయంత్రం పూర్తీ చేశారు.

# విజనున్న నేత సీఎం జగన్

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత, ఉద్యోగులు, మేధావులు అండగా నిలవండి**
**- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం సిటీ, మార్చి 4 ప్రభాతవార్త**

విజనున్న నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని, యువత, ఉద్యోగులు, మేధావులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి ఓటు వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలకు మద్దతుగా శనివారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రచారం నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంతోపాటు పలు ప్రభుత్వ పాఠశాలతలు, పాతూరు జూనియర్ కళాశాలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేటర్లను అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కలిసి వైసీపీ అభ్యర్థులకు ఓట్లను వేయాలని కరపత్రాలను అందిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో, అనంతపురం నగరంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పాలన మీరంతా చూస్తున్నారన్నారు. అదే విధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా లక్ష 30వేల మందికి ఉద్యోగాల కల్పన, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో 48 వేల పోస్టులు భర్తీ చేయడం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. అదే విధంగా రాష్ట్రంలో పెట్టుబడులు సాధన కోసం విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం శుభ పరిణామం అని, ఇది పరిశ్రమల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. శాసనమండలి ఎన్నికల్లో యువత, మేధావులు రాష్ట్ర భవిష్యత్తు కోసం వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, శ్రీదేవి, కొర్రపాడు హుస్సేన్ పీరా, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మహిళా విభాగం మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్, కార్పోరేటర్లు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, లీలావతి, సంపంగి రామాంజినేయులు, కమల్‌భూషణ్‌లతోపాటు లాలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల్లో మార్పు మొదలైంది.. జగన్ పతనం ఆరంభమైంది

## - మాజీ మంత్రి పరిటాల సునీత



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఈ ప్రభుత్వంపై కోపం కనిపిస్తోందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతరం రూరల్ పరిధిలోని కొడిమి, తాటిచెర్ల, సోమలదొడ్డి పంచాయితీల తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. నగరంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ కీలక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. తాము ఎక్కడ పర్యటించినా, ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత కనిపిస్తోందన్నారు. ప్రజలు మార్పు దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. అందుకే ఇదే సమయంలో మనం మరింత కష్టపడి పని చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వలన ఇబ్బంది పడుతున్న ప్రజలకు మనం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి 30 కుటుంబాలకు కుటుంబ సాధికార సారథులను నియమించాల్సి ఉందన్నారు. ఇందులో పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడి పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సునీత సూచించారు. మరోవైపు ఎన్నికలకు సంబంధించి మనం ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ముందుగా దొంగ ఓట్లను ఏరివేసే కార్యక్రమం చేపట్టాలన్నారు. పార్టీ సానుభూతి పరులు ఓట్లు ఏమైనా తొలగించారా అన్నది పరిశీలించాలన్నారు. ఏ చిన్న అంశం ఉన్నా.. వదల వద్దని సూచించారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరులు చేస్తున్న పనులతో ప్రజలు విసిగిపోయారన్నారు. వారి దౌర్జన్యాలను, అక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లడమే కాకుండా వారికి మనం అంగా ఉన్నామన్న ధైర్యం ఇవ్వాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మీ గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను కలసి ఓట్లు అభ్యర్థించాలన్నారు. ప్రతి పట్టభద్రున్ని కలిసి, ఈ ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఎంత ముఖ్యమో వివరించాలని సూచించారు. పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చే వరకు ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని సునిత అన్నారు.

# ఎక్కువ మోతాదులో ఉపాధి పనులు చేపట్టండి



ఉపాధి కూలీలతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**కొత్తచెరువు, మార్చి 24, ప్రబాతవార్త :**

మండలంలో ఎక్కువ మోతాదులో ఉపాధి హామీ పనులు జరిగేలా చూడాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొత్తచెరువు మండల పరిధిలోని బైరాపురం పంచాయతీ ఓబులదేవరపల్లి గ్రామ చెరవులో జరుగుతున్న అమృత్ సరోవర్ పనులను కలెక్టర్ శనివారం పరిశీలించారు. అనంతరం కూలీలతో కొంత సేపు ముచ్చటించారు. కూలీని సకాలంలో చెల్లిస్తునారా? అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కూలీలకు సూచించారు. ప్రతి రోజూ దినసరి కూలీ రూ.257 తగ్గకుండా పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పిడి రామాంజినేయులు, ఎపిడి రఘునాథ్ రెడ్డి, ఎపిఓ నాగిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లుశ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సురేందర్ రెడ్డి, హేమాత్రి తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థుల గృహ సందర్శనం చేసిన ఇన్‌చార్జ్ డిఇఓ

**కొత్తచెరువు, మార్చి 4, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువలుఒని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల స్వగృహాలను శనివారం రాత్రి 07:00 గంటల సమయంలో శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి సందర్శించారు. మండల కేంద్రంలో పాత తహశీల్దార్ కార్యాలయం వద్ద, గాంధీనగర్‌లో నివశిస్తున్న 10వ తరగతి విద్యార్థులు చందన, వెన్నెల ప్రవీణ్ హేమంత్ గృహాలను ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చన్నకృష్ణారెడ్డిలు సందర్శించారు. అనంతరం విద్యార్థులు, వారితల్లిదవ్రులకు ఏప్రిల్ నెలలో జరిగబోయే 10వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా టివిలు, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృధా చేయకుండా శ్రద్ధగా చదువుకొని 10వ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని విద్యార్థులను కోరారు.



విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డిఇఓ మీనాక్షి, ప్రధానోపాధ్యాయులు చన్నకృష్ణారెడ్డి లు



04ATP13_04ATP13.qxd 04-03-2023 PM 10:33 Page 1



# ఘనంగా శ్రీఓబులేసుస్వామి కోన ఉత్సవం

## - భారీ భక్తుల నడుమ స్వామివారి ఊరేగింపు



శ్రీఓబులేసుస్వామిని ఎద్దులబండిపై ఊరేగిస్తున్న దృశ్యం



ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

**యల్లనూరు, మార్చి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీఓబులేసుస్వామి కోన ఉత్స వం శనివారం అంగరంగవైభవంగా జరిగింది. ఉదయం ఓబులేసుస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత స్వవంలో భాగంగా మండల కేంద్రంలోని గుడి వద్ద నుండి స్వామివారి ఉత్స వ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి బొప్పేపల్లి కోనలోకి ఎద్దులబండిపై మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది శనగల వంశీయులు ఎద్దులు వారి ఇంటి వద్దకు ఆలయ పెద్దలు వెళ్లి ఎద్దులకు పూజలు జరిపించి మేళతాళాలతో ఎద్దులను గుడివద్దకు తోలుకవస్తారు. అక్కడ బండి కట్టి స్వామివారి ఉత్స వ విగ్రహాన్ని ఎద్దుల బండిపై ఉంచి ఊరేగింపు మండల కేంద్రం నుండి కోడుమూర్తి, చిలమకూరు మీదుగా బొప్పేపల్లి కోనలోకి తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఉత్స వానికి మండలంతో పాటు పరిసర గ్రామాలు, ఇతర జిల్లాల నుండి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బొప్పేపల్లి కోనలో స్వామివారిని వుంచి తెల్లవారుజామున ఓబులేసుస్వామికి లక్ష్మీదేవి అమ్మవారికి కళ్యాణం నిర్వహిస్తారు. ఆదివారం తిరిగి స్వామివారిని ఊరేగింపుగా మండల కేంద్రానికి తీసుకవస్తారు. అదే రోజు పెద్దమ్మకు బోనాలతో జాతర నిర్వహించనున్నారు. దీంతో స్వామివారి కోన ఉత్స వం ముగుస్తుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ వేణుగోపాల్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే బొప్పేపల్లి కోనలో రాతిదూలం పోటీలను నిర్వహించారు.

# సమగ్ర భూ సర్వేను అలసత్వం చేస్తే సహించే ప్రస్తే లేదు

## - కలెక్టర్ బసంత్‌కుమార్



తహశీల్దారు కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్

**సోమందేపల్లి , మార్చి 4 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వేను అలసత్వం చేస్తే సహించే ప్రసక్తే లేదని, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని మాగేచెరువు, కేతగాని చెరువు, సోమందేపల్లి తహశీల్దారు కార్యాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న భూ సర్వే విధి విధానాలను పరిశీలిస్తూ.. అధికారులపై ఆగ్రహం వెలిబుచ్చారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయన వెంట సబ్ కలెక్టర్ నితీష్, తహశీల్దారు సురేష్‌కుమార్, మండల కార్యాలయ సిబ్బంది, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్ట





వాల్మీకి మహర్షిని దర్శించుకున్న ప్రజా ప్రతినిధులు ,సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

**బొమ్మనహాళ్, మార్చి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కురవహళ్లి గ్రామంలో శనివారం శ్రీ వాల్మీకి మహర్షి నూతన విగ్రహ ప్రతిష్టను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద మంత్రాలతో, ప్రత్యేక హక్షమాలు, పూజలు నిర్వహించారు. అనంతరం పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తె లిపారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదం ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలోవారితోపాటు రాయదుర్గం మాజీ మున్సిపల్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, వాల్మీకి మండల కమిటీ అధ్యక్షులు వన్నప్ప, ఉపాధ్యక్షులు దేవన్న, గౌరవ సలహాదారుడు హారేసముద్రం లక్ష్మినారాయణ, వైఎస్ఆర్ మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, జయరామిరెడ్డి, సర్పంచు ప్రభావతమ్మ, వైస్ఎంపిపి ఒకందేపల్లి రమేష్, జిల్లా కమిటీ స్టీరింగ్ మెంబర్ వన్నల్లి రామాంజినేయులు, దర్గా హొన్నూరు రామకృష్ణ, బడిగె వన్నూరు స్వామి, ఉద్దేహాల్ వన్నూరు స్వామి, అరె సముద్రం దివాకర్, హరె సముద్రం సర్పంచు తిప్పేస్వామి, బొల్లన గుడ్డం సర్పంచు గాదిలింగ, నేమకల్లు సర్పంచు పరమేశ్వర, శీన, హరే సముద్రం రాము తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో తాడిపత్రి విద్యార్థుల ప్రతిభ



అబాస్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 4 ప్రభాతవార్త**

7వ అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో తాడిపత్రి పట్టణానికి చెందిన ప్రణవ్ అబాకస్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు నిర్వాహకులు తెలిపారు. గత నెల 12న ఇసిఎంఎస్ అబాకస్ కమిటీ వారు అంతర్జాతీయ అబాకస్ పోటీలను క్రెసెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించగా ప్రపంచ వ్యాప్తంగా 13 వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వీరిలో 39 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారన్నారు. వీరిలో జ్ఞానేశ్వ ర్‌రెడ్డి, ప్రజ్వల్‌సాయినందన్, నివేద్, సాయి హిశాంత్ కుమార్, జశ్విత్, నమనేశ్‌రెడ్డి, రిషిత, సాక్షిరెడ్డి, ఇషిత, మోక్షిత్‌రెడ్డి, మహమ్మద్‌సమీర్, లోహిత్‌సాయి, వినయ్‌కుమార్, లోహిత్‌రెడ్డి, సుహన్, అనన్యకీర్తన, సన్విత్, క్రిష్ణచైతన్య అనే 18 మంది ఛాంపియన్స్ గాను, 17 మంది ప్రథమస్థానంలో, నాలుగురు ద్వితీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు స్థానిక ప్రణవ్ అబాకస్‌లో బహుమతుల ప్రదానోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ సిఐ చిన్నపెద్దయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్‌రాజు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో గణితంలో వేగం, ఖచ్చితత్వంతో పట్టు సాధించడానికి అబాకస్ ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలియచేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను అభినందించడంతో పాటు వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు రవిశంకర్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల వేళ..పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టండి

## - జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి



రాప్తాడు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

**అనంతపురం క్రైం, మార్చి 4 ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజున పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశించారు. ఈ రోజు ఆయన రాప్తాడు జడ్పి పాఠశాల ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆ పోలింగ్ కేంద్రం వద్ద తీసుకోవాల్సిన బందోబస్తు చర్యలు, ఏర్పాట్లు, ఎన్నికల నియమ నిబంధలపై దిశానిర్దేశం చేశారు. ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుని ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎ స్పీతోపాటు ఇటుకలపల్లి సిఐ మోహన్, తదితరులు వెళ్లారు.

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి -ఎమ్మెల్యే



ఓటువేయాలని ఓటర్లను అడుగుతున్న ఎమ్మెల్యే పద్మావతి

**బుక్కరాయసముద్రం మార్చి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరి సాంబశివా రెడ్డి,జిల్లా జడ్పి చైర్మన్ భోయ గిరిజమ్మ ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతు ప్రతిపక్ష నేతలకు ఓటుతో సమాధానం చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో సచివాలయాలు ఉండడంవల్ల చాలమంది గ్రాడ్యుయేట్స్ కు ఉద్యోగాలు వచ్చాయన్నా రు.రాబోయే రోజుల్లో ఇంకా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పడానికి జరుగుతున్న గ్లోబల్ ఇన్విస్టర్స్ సమిట్ ఒక్కటి సరిపోతుందన్నారు.13 లక్షల కోట్లతో పెట్టుబడులు 6లక్షల ఉద్యోగాలు మన రాష్ట్రానికి రాబోతున్నాయన్నారు.జగనన్న పాలన చూసి మన రాష్ట్రంలో టీచర్స్ కూడ సంతృప్తిగా ఉన్నారని తెలియజేశారు.ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి కి ఓటు వేసిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆలూరిరమణరెడ్డి,రాజశేఖర్‌రెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు పెద్దవెంకటరెడ్డి,సర్పంచు పార్వతి,ఎంపిపి సునీత,జడ్పిటీసి భాస్కర్, బుల్లేనారాయణస్వామి,పురుషోత్తం,వైస్ఎంపిపిన2 లక్ష్మినారాయణ, మనేరికొండమ్మ, పూలనారాయణ స్వామి,చికెన్‌నారాయణస్వామి,పెద్దకొండయ్య,ఉప సర్పంచు వరలక్ష్మి,సూర్యనారాయణ,బుల్లే రాజ,డీలర్ సత్తి,భాస్కర్,ప్రసాద్ తదితిరులు పాల్గొన్నారు.

# వెజిటబుల్ మార్కెట్ కొత్త కమిటీ ఎన్నిక

## -మార్కెట్‌లో సమస్యలు తీర్చాలని ఎంఎల్‌సికి వినతి



మీడియాతో మాట్లాడుతున్న వ్యాపారులు

**హిందూపురం, మార్చి 4 ప్రభాతవార్త**

హిందూపురం నూతన షాపింగ్ కాంప్లెక్స్ మున్సిపల్ విజిటబుల్ మార్కెట్ అసోసియేషన్ కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఎస్.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా మహమ్మద్‌ఉజేర్‌షేక్, కార్యదర్శిగా నరసింహులుబాబయ్య, సంయుక్త కార్యదర్శి ఇర్ఫాన్‌బాషషేక్, కోశాధికారిగా రాజేష్, గౌరవాధ్యక్షులుగా టి.మునిరాజ్‌తో పాటు 19 మంది ఇసి మెంబర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ స్థానిక రైతుబజార్‌లో తాత్కాలికంగా హోల్‌సేల్ విజిటబుల్ మార్కెట్ వ్యాపారులు దుకాణాలు నిర్వహిస్తున్నారని అయితే హోల్‌సేల్ విక్రయాలతో పాటు రీటైల్ అమ్మకాలు కూడా వారు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాపారులకు కూడా మార్కెట్ కొత్త కాంప్లెక్స్‌లో రూములు వున్నాయని చెప్పారు. అంతేకాకుండా మున్సిపల్‌కమీషనర్, పాలకవర్గం వారు మార్కెట్ రూముల వేలం సమయంలో అన్ని విజిటబుల్ విక్రయాలు ఈ కాంప్లెక్స్‌లోనే జరుగుతాయని హామి ఇచ్చారన్నారు. వారి మాటలు నమ్మి లక్షలాది రూపాయులు గుడ్‌విల్ చెల్లించి రూములు వేలంపాటలో తీసుకున్నామన్నారు. దాదాపు 6 కోట్ల రూపాయలు వ్యాపారుల నుండి మున్సిపాలిటీకి గుడ్‌విల్ ద్వారా ఆదాయం వచ్చిందన్నారు. మీతో పని అయిపోయింది అన్నట్లుగా మున్సిపాలిటీ వారు ఇప్పుడు ఆ హామిని విస్మరించారన్నారు. యదావిధిగా మార్కెట్ పరిసర ప్రాంతాల్లో తోపుడుబండ్లపై కాయగూరల విక్రయాలు జరుగుతున్నాయని రోడ్డు పక్కన కాయగూరలు దొరికితో భవనంలోనికి వచ్చి ప్రజలు ఎందుకు కొంటారని ప్రశ్నించారు. దీంతో లక్షలాది రూపాయలు నష్టపోయామన్నారు. ఇది చాలదన్నంటూ తమ రూములకు కూడా బాడుగలు చెల్లించాలని మున్సిపాలిటీ వారు నోటీసులు ఇవ్వడం గోరుచుట్టుపై రోకలి పోటులా మారిందన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంఎల్‌సి ఇక్బాల్ నివాసానికి వెళ్లి ఆయనతో తమ సమస్యలు చెప్పుకున్నారు. అక్కడే వున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజతో ఎంఎల్‌సి మాట్లాడుతూ వీరి సమస్యలు ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఖచ్చితంగా పరిష్కరించాలని ఆమెను ఆదేశించారు. భారీ మొత్తంలో గుడ్‌విల్ కట్టి నష్టపోయిన వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత మనపై వుందన్నారు. అనంతరం కొత్త మార్కెట్‌కమిటీ అధ్యక్షునికి ఎంఎల్‌సి పూలమాల వేసి అభినందనలు తెలిపారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## - రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోమవీర్రాజు



మాట్లాడుతున్న సోము వీర్రాజు

**పెనుకొండ, మార్చి 4 ప్రభాతవార్త**

పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్రకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పేర్కొన్నారు. పెనుకొండ, పుట్టపర్తి అసెంబ్లీ రాష్ట్ర జిల్లా మండల నాయకులతో కలిసి పెనుకొండ పట్టణలో జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పెనుకొండ, పుట్టపర్తి అసెంబ్లీలో ఉండు మండల అధ్యక్షులు మండల ఇన్‌చార్జ్‌లతో ముఖాముఖి మాట్లాడుతూ.. మన అభ్యర్థి రాఘవేంద్రను గెలిపించేందుకు కష్టపడి పని చేయాలని నిర్దేశించడం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జ్ చంద్రమౌళి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రొద్దం ఉత్తమ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు డాక్టర్ భాస్కర్ నాయక్, సాకే ఓబులేసు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఎనుముల రామకృష్ణ,జిల్లా ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ అంగడి రామాంజినేయులు, బొట్టు శ్రీనివాసులు, కగేంద్ర మండల అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, సోమశేఖర్, వేణుగోపాల్, ఈశ్వర్‌రెడ్డి, బద్రీనాథ్ పాల్గొన్నారు.

# ఘనంగా విరుపాక్షి జన్మదిన వేడుకలు



వృద్ధురాలికి కేక్ తినిపిస్తున్న జెడ్పిటిసి విరుపాక్షి




అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న విరుపాక్షి

**గుంతకల్లు టౌన్, మార్చి 4 ప్రభాతవార్త**

వైసిపి నాయకులు, చిప్పగిరి జెడ్పిటిసి బి.విరుపాక్షి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం చిప్పగిరిలోని తన స్వగృహంలో అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువుల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గుంతకల్లులోని అనాథ వృదా శ్రమంలో అన్నదాన కార యక్రమాన్ని నిర్వహించి వృద్ధుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార యక్రమంలో బెల్డోనా మాజీ కన్వీనర్ ఓబులేసు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, కో కన్వీనర్ లోక్‌నాథ్, బి.వి.ఆర్ యూత్ నాయకులు బి.పెద్దయ్య, రాము, రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

## - సబ్ కలెక్టర్ కార్తిక్



అన్ని రాజకీయ పార్టీల ప్రతనిధులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

**పెనుకొండ, మార్చి 4 ప్రభాతవార్త**

పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలి ఓటర్లకు త్వరితగతిన ఓటర్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాలని సబ్ క లెక్టర్ కార్తిక్ తెలిపారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పోలింగ్ సిబ్బందికి వసతి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 8వ తేదిలోపల ఓటర్ స్లిప్పులు అందజేయాలన్నారు. తీసుకోని వారి జాబితా, ఏ కారణం చేత తీసుకోలేదో అంశాలను ఆ జాబితాలో నమోదు చేయాలన్నారు. పెనుకొండ నియోజకవర్గం వ్యాప్తంగా పట్టభద్రులు 6154 మంది ఓటర్లు, ఉపాధ్యాయ 385 మందిఓ టర్లు ఉన్నారన్నారు. వీరందరికీ సకాలంలో స్లిప్పులు అందజేసి ఓటు ఎలా వేయాలో సూచించాలన్నారు. పట్టభద్రుల బ్యాలెట్ పేపర్ తెలుపు రంగులో ఉపాధ్యాయ బ్యాలెట్ పేపర్ పింక్ రంగులో ఉంటుందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రభుత్వ ఉద్యోగులు కానీ వారిని, పెన్షనర్లను ఏజెంట్లుగా ఉంచుకోవచ్చన్నారు. ఓటు వేసేటప్పుడు వైలెట్ స్కెచ్‌తో మాత్రమే వేయాలని అభ్యర్థి పేరు ఎదురుగా బాక్సులో మాత్రమే నంబర్ వేయాల్సి ఉంటుందన్నారు. బ్యాలెట్ పేపర్‌పై 1, 2, 3 అనే నెంబర్లు మాత్రమే వేయాలని వారికి సూచించారు. ఓటర్లకు ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏఓ నాగరాజు, మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణభార్గవ్, తహశీల్దారు స్వర్ణలత, ఎంపిడిఓ శివశంకరప్ప, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైస్ చైర్మన్ అనిల్‌కుమార్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి సాయి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నిసార్, సిపిఎం పార్టీ రమేష్, వైఎస్ఆర్‌సిపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ నెట్టికంటుని సేవలో రాష్ట్ర దేవాదాయశాఖ అదనపు కమీషనర్ దంపతులు





శ్రీవారి దర్శనంలో రాష్ట్ర దేవాదాయశాఖ అదనపు కమీషనర్ రామచంద్రమోహన్ దంపతులు.

**గుంతకల్లు, మార్చి 04 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయసా వ్మివారి దేవస్థానంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ అదనపు కమీషనర్ రామచంద్రమోహన్ దంపతులు సందర్శించారు. శనివారం దేవస్థానంకు ఆ దంపతులు చేరికతో ఇఓ డి.వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో అర్చక బృందం ఆలయ సాంప్రదాయ పద్ధతిన పూర్ణకుంభంతో స్వాగతించారు. ఈ సందర భంగా వారు ఆలయం ప్రదక్షిణల గావింపుతో శ్రీవారి మూలవరుల దర్శనభాగ్యం కల్పనతో పాటు కుటుంబ వంశ గోత్రనామముల పేరిట ప్రత్యేకంగా కుంకుమార్చనలతో విశేషంగా ఆకుపూజను నిర్వహించారు. తదుపరి వారిని ఆలయ సాంప్రదాయ పద్ధతిన శ్రీవారి ఆశీర్వచనాలతో శేషవస్త్రముతో సత్కరించి శ్రీవారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదములను వితరణగా అందచేశారు. వారి వెంట అనంతపురము జిల్లా దేవాదాయశాఖ అధికారి ఎం.రామాంజినేయులుతో పాటు ఇతర అధికార బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు, వేదపండితులు, అర్చక బృందంతో పాటు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఇఓ కార్యాలయంలో ఆయన శ్రీవారి దేవస్థానం అభివృద్ధిపై స్థానిక ఆలయ అధికార బృందంతో సమీక్షించారు.

# విశేష అలంకరణలో నేత్రానందకరంగా శ్రీ నెట్టికంటుడు

## - కమనీయంగా శ్రీ నెట్టికంటుని ఆలయ ప్రాకారోత్సవం



శ్రీవారి ఆలయ ప్రాకారోత్సవం దృశ్యం.

**గుంతకల్లు, మార్చి 04 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో శనివారం ఆలయ అధికారుల పర్యవేక్షణలో వేదపండితులు, అర్చక బృందం సంయుక్తంగా శ్రీవారి మూలవరులను ప్రత్యేక పంచామృతాభిషేకాల అనంతరం స్వర్ణ తోరణములో స్వర్ణాభరణ వజ్ర కవచ కిరీట ధారణలతో పాటు విశేష పుష్పాలంకరణ గావింపుతో వైదిక పూజల నడుమ భక్తాదులు నేత్రానందకరంగా దర్శించుకున్నారు. శ్రీసా వ్మివారికి అతిప్రీతికరమైన వారాలలో శనివారం ఒకటి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఉదయం విశేష పూజల నిర్వహణతో పాటు సాయంత్రం ఆలయంలో విశేష అలంకరణ గావింపబడిన ప్రత్యేక పల్లకిపై శ్రీవారి ఉత్స వమూర్తిని ఉపస్థితింపచేసి అత్యంత వైభవంగా ఆలయ ప్రాకారోత్స ంను భక్తాదుల నడుమ కమనీయంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.